# భారతీయం


## భిన్నత్వంలో ఏకత్వం



సంపాదకులు
రేచర్ల శ్రీలక్ష్మి

# భారతీయం

## భిన్నత్వంలో ఏకత్వం




సంపాదకులు

**రేచర్ల శ్రీలక్ష్మి**

: ప్రచురణ :

**శ్రీ విజయగంగ అకాడమీ**

రచయితల శిక్షణా సంస్థ

విజయవాడ, ఎన్.టి.ఆర్.జిల్లా, ఆంధ్రప్రదేశ్. ఫోన్ : 63021 68337

*ISBN : 978-93-94633-00-1*

# భారతీయం

## భిన్నత్వంలో ఏకత్వం

ముద్రణ : మార్చి, 2023

వెల : రూ. 116/-

డి.టి.పి & డిజైనింగ్ :
విద్యార్థి క్రియేషన్స్
9966153022

ముద్రణ :
శ్రీ విజయగంగ అకాడమీ
విజయవాడ

ప్రచురణ :
**శ్రీ విజయగంగ అకాడమీ**
విజయవాడ, ఆంధ్రప్రదేశ్
ఫోన్ : 6302168337

# విషయానుక్రమణిక


| | | |
|---|---|---|
| 1) | భారతీయ సంస్కృతి - మానవీయ విలువలు<br>- బొమ్మకంటి సుధామాధురి | 07 |
| 2) | రామాయణ, భారత ఇతిహాసాలు- చారిత్రకత్వం<br>- డా॥ యం.వెంకటలక్ష్మమ్మ | 10 |
| 3) | భారతీయత్వం - రామాయణ ప్రాశస్త్యం<br>- డా॥ ఆర్. అరుణాదేవి | 12 |
| 4) | భారతీయ సనాతన ధర్మం - సత్ప్రవర్తన<br>- డా॥ బి.సునీత | 14 |
| 5) | భారతీయ ఆదర్శ గృహిణి సావిత్రి<br>- డా॥ కడివెండి మమత | 16 |
| 6) | శివభారతంలో భారతీయ సంస్కృతి<br>- కవాడపు లలిత | 19 |
| 7) | భారతస్వాతంత్ర్య సంగ్రామంలో-స్ఫూర్తినిచ్చిన తెలుగుకవులు<br>- దామరాజు విశాలాక్షి | 22 |
| 8) | మహాభారతంలో కుంతీదేవి<br>- జోషి మధుసూదన శర్మ | 25 |
| 9) | భారతీయ సంస్కృతి - మతం<br>- గుత్తికొండ చంద్రకళ | 28 |
| 10) | భారతీయులకు రక్ష - శ్రీరామనామ దీక్ష<br>- లోడె రాములు | 31 |
| 11) | భారతీయ ధర్మం<br>- సాకీవార్ ప్రశాంత్ కుమార్ | 33 |
| 12) | వేదాలు పురాణాలు తెలిపిన భారతదేశ గొప్పతనం<br>- డా॥ సూరపరాజు వసంత కుమారి | 35 |
| 13) | ధూతపురి వారి శ్రీకృష్ణభారతం -<br>భారతీయ ఆదర్శచక్రవర్తి శ్రీ కృష్ణదేవరాయలు<br>- రేచర్ల శ్రీలక్ష్మి | 37 |
| 14) | కట్టమంచివారి నవయామిని కావ్యం -<br>భారతీయ సంస్కృతి, సంప్రదాయం<br>- డా॥ఎల్.కస్తూరి | 41 |

# 3. భారతీయత్వం - రామాయణ ప్రాశస్త్యం

- డా॥ ఆర్. అరుణాదేవి

అధ్యాపకురాలు

* * * * *

**భా**రతీయ జీవన విధానానికి నాంది, సత్యధర్మాలకు మూలము భారతీయ సంస్కారానికి ఊపిరి, భారతీయ విలువలకు పునాది భారత ఇతిహాసాలైన రామాయణ, మహాభారత గ్రంథాలు.

విలువలను ఏ వ్యక్తి అయినా ముందు కుటుంబం నుంచే నేర్చుకోవాలి. "కుటుంబం విలువలకు ప్రథమ పాఠశాల". తరువాత సమాజం నుండి నేర్చుకోవాలి. తల్లిదండ్రులను, పెద్దలను, ఉపాధ్యాయులను, అన్నదమ్ములు, అక్కచెల్లెళ్ళు, ఇతరులను గౌరవించడం వారితో మర్యాదగా ప్రవర్తించడం, ప్రేమగా వ్యవహరించడం.... వీటన్నింటికీ బీజము కుటుంబ వ్యవస్థే. పరులకు ఉపకారము చేయుట, అపకారం చేయకుండుట, జీవన విధానంలో సత్యధర్మాలు పాటించుట, స్త్రీలను గౌరవించడం, వారికి వేధించక ఉండటం, జితేంద్రియత్వం కలిగి ఉండటం, కుటుంబ వ్యవస్థ పటిష్టతలకు కృషి చేయడము, భార్యాభర్తల బంధము, స్నేహము దాని ప్రాముఖ్యత, జీవితములో నమ్మదగిన వ్యక్తిగా ఉండటం, కృతజ్ఞతను కలిగి ఉండటం, కృతఘ్నత, క్రోధము - దుష్పరిమాణాలు, అపహరించుట వలన అనర్ధాలు, సహనము యొక్క గొప్పతనము, వివాహ వ్యవస్థ ప్రాశస్త్యము మొ॥ ఎన్నో జీవిత విలువలు రామాయణ గ్రంథంలో నిక్షిప్తమై ఉన్నాయి. ఆ విలువల ప్రాముఖ్యతను గుర్తించడానికి రామాయణాన్ని చదవాలి.

కుటుంబ వ్యవస్థ భారతీయ జీవన విధానానికి మూలము. కుటుంబ వ్యవస్థ నుండి వచ్చినదే సామాజిక వ్యవస్థ. కుటుంబ సభ్యులే కుటుంబ వ్యవస్థలో భాగస్వాములు. పెద్దలను, తల్లిదండ్రులను గౌరవించడం, వారి మాటను జవదాటకుండ ఉండటము, గురువులను గౌరవించడం, మంచి-మర్యాదలు, సంఘంలో ప్రతి వ్యక్తితో మర్యాదగా ప్రవర్తించడం, సంఘ జీవనాన్ని గౌరవించడం.... ఇత్యాది గుణాలన్నీ కుటుంబ పెంపకం నుండే అలవడాలి. తల్లిదండ్రులే పిల్లలకు నేర్పాలి. రామాయణాన్ని పరిశీలించినట్లయితే....

దశరధుని భార్యలుగానీ, కుమారులుగానీ అందరూ మంచి నడవడిక, మర్యాద, మన్నన పాటించే వ్యక్తులు మాత్రమే కాదు, కుటుంబ వ్యవస్థను, సత్యధర్మాలను కాపాడేవారు కూడా. రాముడికి తండ్రి పట్ల అత్యంత గౌరవము, ఆదరణ, భక్తి ఉన్నవాడు. తండ్రి ఆజ్ఞను శిరసావహించేవాడు. తల్లులను, సోదరులను హృదయపూర్వకంగా ప్రేమించేవాడు. సేవకుల నుండి ప్రజల వరకు అందరినీ ప్రేమాభిమానాలతో ఆదరించేవాడు. ఇవన్నీ రాముని గొప్ప గుణములు. వంశగౌరవమును కాపాడటం, తండ్రి ఆజ్ఞను పాటించడం, సత్యధర్మాలను పాటించడం మొదలైనవి రాముని ఉత్తమోత్తమ గుణములు. వీటిని రామాయణం నుండి రాముని నడవడిని పరిశీలించి మనందరం అలవర్చుకునే ప్రయత్నం చెయ్యాలి.

సత్యధర్మాల ప్రస్తావన రామాయణంలో దాదాపు అన్ని కాండలలో ఉన్నది. సత్య-ధర్మాలను వేరుచేసి చూడలేము. సత్యము లేకుండా ధర్మము లేదు. అందుకనే అయోధ్య కాండము 109వ సర్గలో సత్యాన్ని గూర్చి చెప్పబడింది.

**సత్యమేవేశ్వరో లోకే సత్యం పద్మాశ్రిత సదా ।**
**సత్యమూలాని, సర్వాణి సత్యాన్నాస్తి పరం పదం ॥** (శ్రీమద్రామాయణం - అయోధ్యకాండ)

ఈ లోకములో సత్యమే భగవంతుని స్వరూపం. సంపదలు ఎల్లప్పుడూ సత్యమునే ఆశ్రయించి ఉండును. అన్నింటికీ సత్యమే మూలము. సత్యమును మించిన ఉత్తమ ధర్మమేదియును లేదు. రాముడు, రాముని సోదరులు సత్యాన్నే పలికారు.

భరతునకు పట్టాభిషేకము చేయమని దశరథుని తనకు ఇచ్చిన వరములను గుర్తు చేయు సందర్భమున కైకేయి సత్యాన్ని గూర్చి ఈవిధంగా పలికినది. "సత్యవాక్యమే మానవులకు పరలోకమునందు సౌఖ్యము కలిగించునది అని తపోధనులు చెప్పారు కదా" - (అయోధ్యకాండ 11వ సర్గ)

సత్యం యొక్క ప్రాముఖ్యాన్ని గురించి అయోధ్యకాండం 14వ సర్గలో "సత్యము అనే ఒక పదము బ్రహ్మరూపము, ధర్మము సత్యము మీదనే ఆధారపడియున్నది. సత్యమే అక్షయ వేదాలు, సత్యము ద్వారానే పరమపదమును చేరగలుగుతారు". పై అంశాలన్నీ సత్యము యొక్క ప్రాశస్త్యాన్ని వెల్లడించేవే.

ధర్మాన్ని గురించి రామాయణంలో అనేక కాండములలో ప్రస్తావించారు వాల్మీకి మహర్షి. అరణ్యకాండ 9వ సర్గలో ధర్మాన్ని గూర్చి ఈవిధంగా చెప్పబడింది.

**"ధర్మము అర్థమునకు కారణము.**
**ధర్మము సుఖమునిచ్చును.**
**ధర్మము ద్వారా మానవుడు సర్వమును పొందగలడు"**

రాముడు రామయణంలో ధర్మాన్ని పాటించాడు గనుకనే మరలా అయోధ్య రాజ్య పట్టాభిషిక్తుడయ్యాడు. రావణ సంహారము చేశాడు. కిష్కింద రాజ్యాన్ని సుగ్రీవునికి, లంకా నగరాన్ని విభీషణునికి ఇప్పించగలిగాడు.

రాముడు వనవాసానికి వెళ్ళు సందర్భాన తన తల్లి అనుమతికై ఆమె అంతఃపురానికి వెళ్ళాడు. ఆ సందర్భములో తల్లితో తనకై చింతించవలదని, తాను తండ్రి మాటను ఆచరించవలెనని, అతడే అందరికిని రాజు, పోషకుడు, పూజ్యుడు, శ్రేష్ఠుడు, అధిపతి, ఆజ్ఞాపించు అధికారం గలవాడన్నాడు. పదునాలుగు సంవత్సరములు దండకారణ్య వాసం చేసి తిరిగివచ్చిన పిమ్మట ఆనందపూర్వకంగా తల్లి ఆజ్ఞను అనుసరిస్తానన్నాడు.

భర్త జీవించి ఉన్నంత కాలము అతనికి సేవ చేయడమే భార్య సనాతన ధర్మమన్నాడు.

- (అయోధ్యకాండ 24వ సర్గ)

అన్ని ధర్మములకు మూలం వేదం. ఆ వేదమునకు ప్రతిరూపమే రామాయణం. భారతీయ లౌకిక వాఙ్మయములో ఆదికావ్యము రామాయణం చతుర్విధ పురుషార్థములను సాధించే మార్గములను రమణీయంగా వివరించినది.

**యావత్ స్థాస్యంతి గిరయః సరితశ్చ మహీతవే ।**
**తావత్ రామాయణ కథిం లోకేషు ప్రచరిష్యతే ॥**

కొండలు, నదులు ఈ భూమిపై ఉన్నంతకాలం ఉండే గ్రంథం రామాయణం. జీవిత విలువల ప్రాముఖ్యతను గుర్తించడానికి రామాయణాన్ని పఠించాలి.